## కవితకు బెయిల్...బీఆర్ఎస్ సంబురాలు



ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో బ్యాండ్ వాయిస్తూ ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అంబర్‌పేట, ఆగస్టు 27: లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు కావడంతో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు నిర్వహించుకున్నారు. నల్లకుంట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోనె ప్రదీప్‌రావు ఆధ్వర్యంలో నాయకులు జనార్దన్, గులాబ్ సతీష్, సోమరాజు, శ్రీను, సతీష్, లడ్డు యాదవ్, స్వాతి, అరుణ్ తదితరులు మిఠాయిలు తినిపించుకున్నారు.

**బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు**

**చిక్కడపల్లి:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు టపాసులు కాల్చి, బ్యాండ్ బాజాతో డ్యాన్స్ చేస్తూ ఘనంగా సంబురాలు చేశారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్, ముషీరాబాద్, అడిక్‌మెంట్ డివిజన్ల అధ్యక్షులు రాకేశ్‌కుమార్,శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, దీన్‌దయాల్ రెడ్డి, పున్న సత్యనారాయణ, శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్, మాదవ్, శివ, అరుణ్, రవి శంకర్ గుప్తా, శ్రీకాంత్,చిట్టి,

**కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్‌లో..**

**మెహిదీపట్నం:**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ దొరకడం ఎంతో సంతోషంగా ఉందని కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్వీ ప్రధాన కార్యదర్శి వరికుప్పల గంగాధర్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రాగానే కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ మద్యం కేసులో ఎమ్మెల్సీ కవిత నిర్దోషిగా బయట పడటం సంతోషమన్నారు.

**మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు**

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ మంజూరు కావడంతో నాంపల్లి,కార్వాన్ నియోజకవర్గాల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. కార్వాన్‌లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి నేతృత్వంలో దర్బార్ మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హింగోలికార్ సంతోష్‌కుమార్,మీరంపల్లి సత్యనారాయణ,తిరుమలేష్ ,రాములు తదితరులు పాల్గొన్నారు.

**కుట్రపూరితంగా అరెస్టు చేశారు..ఎంఎన్**

**ముషీరాబాద్:** బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కల్వకుట్ల కవితకు సుప్రీకోర్టులో బేయిల్ లభించడం ఆ పార్టీ గ్రేటర్ గేత ఎంఎన్ శ్రీవాసరావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కుట్రపూరితంగా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారని, మహిళ, ఎమ్మెల్సీ అని చూడకుండా అరెస్టు చేయడం శోచనీయమన్నారు.

**బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు**

బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కల్వకుట్ల కవితకు సుప్రికోర్టులో బెయిల్ లభించడం పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. రాంనగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు రావులపాటి మోజల్, ముషీరాబాద్ జాగృతి కన్వీనర్ పరకాల మనోజ్ గౌడ్ ఆధ్వర్యంలో మిఠాలు పంచి, బాణా సంచా కాల్చి సంబురాలు నిర్వహించారు.



మిఠాయిలు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు



గుడిమల్కాపూర్ చౌరస్తాలో సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు గున్నాల రంగారెడ్డి, హింగోలికార్ సంతోష్‌కుమార్,మీరంపల్లి సత్యనారాయణ,తిరుమలేష్ ,రాములు తదితరులు



కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు రంగారెడ్డి తదితరులు

**ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడంతో..**

**అబిడ్స్:** ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. గోషామహల్ నియోజకవర్గంలో పార్టీ సీనియర్ నాయకులు ఎం ఆనంద్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో పలు ప్రాంతాలలో ప్రజలకు మిఠాయిలను పంపిణీ చేశారు. కోఠి, పుత్లిబౌలి చౌరస్తాలో మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు ప్రియాగుప్తా, మహ్మద్ సలీం, బాబా షర్ఫుద్దీన్, మహ్మద్ హాబీ, అజ్జు, మహ్మద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



ముషీరాబాద్: రాంనగర్‌లో ..



మెహిదీపట్నంలో సంబురాలు జరుపుకుంటున్న సందర్భంగా జై కేసీఆర్,జై కేటీఆర్,జై కవిత అంటూ నినాదాలు చేస్తున్న నాయకులు



## తెలుగు భాషా వైతాళికుడు గిడుగు రాంమ్మూర్తి పంతులు

ముషీరాబాద్: చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా మంగళవారం తెలుగు వ్యవహారిక భాషోద్యమ సారథి గిడుగు వెంకట రాంమూర్తి సంస్మరణ జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ జస్టిస్ కాశీ విశ్వేశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొని గిడుగు వెంకట రాంమూర్తి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు భాషా ఉద్యమ పితామహుడు, గ్రాంధికభాషలోఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకొచ్చిన వైతాళికుడు గిడుగు రాంమ్మూర్తి పంతులు అని కొనియాడారు.

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యల పరిష్కారానికి కృషి

చిక్కడపల్లి జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి త్వరలో సమస్యను పరిష్కరిచేందుకు కృషి చేస్తానని రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో పనిచేస్తున్న జర్నలిస్టుల సభ్యులుగా ఉన్న తమ సొసైటీకి ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ –కో ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బొల్లం శ్రీనివాస్‌లు మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసి కోరారు.



మంత్రి పొన్నంకు వినతిప్రతం అందజేస్తున్న దృశ్యం



### సంజయ్ కిషోర్‌కు కల్చరల్ ఎక్సలెన్సీ అవార్డు బహూకరణ

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో అభినందన కల్చరల్ ఎక్సలెన్సీ అవార్డు 2024 బహూకరణ మహోత్సవం కార్యక్రమం మంగళవారం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఏపీ తెలుగు అకాడమీ పూర్వ చైర్మన్ లక్ష్మీపార్వతి సభా అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ శోభారాజు, డాక్టర్ మామిడి హరికృష్ణ, ప్రముఖ రచయితలు తనికెళ్ళ భరణి, రేలంగి నరసింహారావులు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సంగమం ఫౌండేషన్ అధ్యక్షుడు సంజయ్ కిశోర్‌కు అభినందన కల్చరల్ ఎక్సలెన్సీ అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లలితారావు, డా.కె.వి కృష్ణకుమారి, ఇందిర, సూర్య కుమారి, విశాలక్ష్మి, కె.రామలక్ష్మి పాల్గొన్నారు. – రవీంద్రభారతి,ఆగస్టు27



**ఘనంగా శోభాయాత్ర :** శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని భాగ్యనగర్ శ్రీ కృష్ణ జన్మాష్టమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శోభాయాత్ర 2024 కార్యక్రమాన్ని కనుల పండుగగా నిర్వహించారు. బోయిని వెంకటేష్ యాదవ్ నేతృత్వంలో జంగ్లి విఠోభా దేవాలయం నుంచి గౌలిగూడ చమాన్, ఉస్మాన్‌షాహి, యాదవ సంఘం, జాంబాగ్‌ల మీదుగా శోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జె సతీష్ యాదవ్, బి సందీప్ యాదవ్, ఎస్ శ్రీశైలం యాదవ్, ఎన్ దిలీప్ యాదవ్, బి కపిల్ యాదవ్, జె హరీష్, జి రవి యాదవ్, బి జశ్వంత్ యాదవ్ పాల్గొన్నారు. –అబిడ్స్



### ప్రజలకు సేవ చేసే వారికి పదవులు వరిస్తాయి

ప్రజలకు సేవ చేసే వారికి పదవులు వరిస్తాయని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగీర్ మున్సిపల్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తలారి ప్రేమ్‌కుమార్,శ్రీనివాస్,సుధాకర్,మదార్‌లు కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్‌ను కలిసి గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ ఏర్పాటు కానున్న నేపథ్యంలో తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. – మెహిదీపట్నం ఆగస్టు 27

### డివిజన్ అభివృద్ధికి కృషి

కాచిగూడ: రాజకీయాలకు అతీతంగా డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ అన్నారు. డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న డ్రైనేజీ పనులను మంగళవారం పరిశీలించా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ కలుషిత నీరు రాకుం డా తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, జలమండలి ఏఈ భావన, వెంకటేశ్‌యాదవ్, వాసు, అర్జున్ అగర్వాల్, అజయ్‌జైన్, నవీ న్,మల్లికార్జున్, రవియాదవ్, ఆనంద్ పాల్గొన్నారు.

### రిటైర్డ్ పోలీస్ అధికారిపై చర్యలు తీసుకోవాలి

సుల్తాన్‌బజార్: తెలంగాణలో రెడ్డి సీఎం పరిపాలన నడుస్తుందని,నా ఇష్టం వచ్చినట్లు చేస్తాం,నీకు దిక్కున్న చోట చెప్పుకో పోవే అంటూ రిటైర్డ్ పోలీస్ అధికారి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మల్కాజిగిరి నియోజకవర్గం,మౌలాలి ప్రాంతానికి చెందిన దళిత మహిళ ఎన్ఎస్ ప్రశాం తి మంగళవారం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేసింది.

### పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

మెహిదీపట్నం: ప్రజలు పండుగలను సంయమనంతో విజయవంతంగా జరుపుకోవాలని లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రఘు కుమార్ అన్నారు. మంగళవారం రాత్రి లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్లో మైత్రీ ,పీస్ కమిటీ నాయకులతో గణేష్,మిలాద్ ఉన్ నబీ పండుగ గురించి చర్చించారు.

## పారిశుద్ధ్య కార్మికులు సమయపాలన పాటించాలి
### డీసీ మారుతీ దివాకర్



ఎస్ఎఫ్ఏలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న డీసీ మారుతీ దివాకర్, ఏఎంఓహెచ్ డా.హేమలత

అంబర్‌పేట, ఆగస్టు 27 : పారిశుద్ధ్య కార్మికులు సమయపాలన పాటించేలా చూడాలని, ప్రతి రోజు మూడుసార్లు హాజరు తప్పకుండా తీసుకోవాలని అంబర్‌పేట సర్కిల్ డీసీ మారుతీ దివాకర్ పారిశుద్ధ్య సూపర్‌వైజర్లకు సూచించారు. మంగళవారం కాచిగూడలోని వార్డు కార్యాలయంలో సర్కిల్ పరిధిలో ఉన్న ఎస్ఎఫ్ఏలు, సూపర్‌వైజర్లతో ఆయన సమావేశమయ్యారు. ప్రతి రోజు ఉదయం 5 నుంచి 6 గంటలకు, ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం ఒంటి గంటకు మూడు సార్లు తప్పకుండా హాజరు తీసుకోవాలన్నారు. అలాగే లాంగ్ ఆబ్సెంట్ ఉన్నవారిని గుర్తించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓహెచ్ డా.వై.హేమలత, సూపర్‌వైజర్లు, ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

### సీఎం రిలీఫ్ ఫండ్
## చెక్కులు అందజేత

మెహిదీపట్నం, ఆగస్టు 27: ప్రజలకు ప్రభుత్వ పథకాలను అందించడానికి కృషి చేస్తానని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. మంగళవారం నాంపల్లి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో నివసించే 45 మందికి సీఎం రిలీఫ్ ఫండ్‌లో మంజూరైన చెక్‌లను ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అమలు చేసే పథకాలను అర్హులకు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.



## డ్రైనేజీ రివర్స్ ఫ్లో సమస్యను పరిష్కరించండి
### ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, ఆగస్టు 27: బాగ్‌అంబర్‌పేట డివిజన్ బతుకమ్మకుంట సాయి కాంప్లెక్స్ వద్ద డ్రైనేజీ రివర్స్ ఫ్లో సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఆ ప్రాంతాన్ని సందర్శించారు. 15 రోజులుగా సాయి కాంప్లెక్స్ వద్ద వాన నీరు, డ్రైనేజీ మురుగు రెండు కలిసి రివర్స్ ఫ్లో అవుతుండడంతో బస్తీ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కార్పొరేటర్, ఎమ్మెల్యే ఇద్దరు సంబంధిత అధికారులతో కలిసి సమస్యను తెలుసుకున్నారు. తిలక్‌నగర్ సిగ్నల్ వద్ద సమస్య ఉందని, ఒకటి రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బి.వెంకటరెడ్డి, నాయకులు జె.బాలరాజు, కె.శ్రీహరి, చంద్రశేఖర్, ఆర్బీఐ రమేష్, అర్జున్, సూర్యవంశీ, మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డితో కలిసి బతుకమ్మకుంటలో రివర్స్ ఫ్లో సమస్యను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**నల్లకుంట టీఆర్టీలో ..**

నల్లకుంట డివిజన్ టీఆర్టీ కాలనీలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఏఎంఓహెచ్ డా.హేమలత, ట్రాన్స్‌కో ఏఈ పృథ్వీరాజ్, హార్టికల్చర్ మేనేజర్ భాస్కర్, ఏఈ ఫయాజ్, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ తదితరులతో కలిసి కాలనీలో పర్యటించారు. రైల్వేగోడను ఆనుకొని ఉన్న మైదానాన్ని పరిశీలించారు. అక్కడ ఏపుగా పెరిగిన చెట్టు కొమ్మలను కొట్టించారు.




## అక్రమ నిర్మాణాలను గుర్తించాలి

అంబర్‌పేట, ఆగస్టు 27: టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది ప్రతి రోజూ ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్ చేసి అక్రమ నిర్మాణాలపై రిపోర్టు ఇవ్వాలని అంబర్‌పేట సర్కిల్ డీసీ మారుతీ దివాకర్ అన్నారు. మంగళవారం సర్కిల్ కార్యాలయంలో టౌన్‌ప్లానింగ్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆదేశాలు, సూచనలు చేశారు. సర్కిల్ పరిధితోపాటు అక్రమ కట్టడాలు, ప్రభుత్వ భూమి ఆక్రమణలు, నాలా ఆక్రమణలు, సిల్ట్ ప్లస్ రెండు అంతస్తుల అనుమతి తీసుకొని మూడు, నాలుగు అంతస్తుల నిర్మాణాలు చేపట్టిన వాటి వివరాలను ఏ రోజుకారోజు తనకు అందజేయాలని అధికారులకు సూచించారు. ఏసీపీ, సెక్షన్ ఆఫీసర్‌తో పాటు న్యాక్ ఇంజినీర్లు కూడా ప్రతి రోజు ఫీల్డ్‌లో ఉండి గుర్తించిన అక్రమ కట్టడాల వివరాలను తనకు తెలిపాలన్నారు. ఈ సమావేశంలో ఏసీపీ సుమిత్ర, సెక్షన్ ఆఫీసర్ హఫీజ్, న్యాక్ ఇంజినీర్లు పాల్గొన్నారు.




టౌన్‌ప్లానింగ్ అధికారులతో చర్చిస్తున్న డీసీ మారుతీ దివాకర్



**శాకాంబరీ దేవి అలంకరణలో ..** చిక్కడపల్లి వివేక్‌నగర్‌లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలోని భువనేశ్వరీ అమ్మవారికి శ్రావణ మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అమ్మవారు శాకాంబరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అదే విధంగా శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయం ఈవో దేవనాథం, ప్రధాన అర్చకులు లక్ష్మీపతిశర్మలు పూజా కార్యక్రమాలు పర్యవేక్షించారు. – చిక్కడపల్లి,ఆగస్టు27

## ప్రతిభను ప్రోత్సహించాలి. ఏఎస్పీ రాందాస్

తెలుగు యూనివర్సిటీ, ఆగస్టు 27: ప్రతిభతో రాణిస్తున్న ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించాలని ఏఎస్పీ రాందాస్ పిలుపునిచ్చారు. ప్లానెట్ డి సంస్థ11వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఆదర్శనగర్‌లో గల బిర్లా ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వివిధ రంగాలలో రాణిస్తున్న పలువురికి విద్యారత్న, సేవారత్న, గాన కోకిల, గ్రాండ్‌మాస్టర్, సూపర్ టాలెంట్ కిడ్, కళారత్న అవార్డులను ప్రదానం చేశారు. నృత్య కళను భావి తరాలకు అందిస్తున్న ప్రముఖ నృత్య గురువులు కళాకృష్ణ, ఉమామహేశ్వరి దంపతులకు జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేసి సత్కరించారు. నిర్వాహకులు దాసరి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రాందాస్, డాక్టర్ రమేష్, నృత్య గురువు రమణసిద్ధి, రాయల నాగరాజు, పొదిల శ్యామ్, ఉమ, వినయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రముఖ నృత్య గురువులు కళాకృష్ణ, ఉమామహేశ్వరి దంపతులకు జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేసి సత్కరిస్తున్న వక్తలు

## బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాలి



మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య,పాల్గొన్న గుజ్జ కృష్ణ,లాల్‌కృష్ణ తదితరులు

కాచిగూడ,ఆగస్టు 27: కేంద్ర ప్రభుత్వం జనాభా దామాష ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని,అందుకు పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేయాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.

జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర లాల్ కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం కాచిగూడలోని ఓ హోటల్‌లో బీసీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ ఈ నెల 29న లక్డీకాపూల్‌లో ని సెంట్రల్ కోర్టులో బీసీ సంఘాలు, కుల సంఘాల నాయకులతో అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జనాభా లెక్కలు, బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన విధాన ప్రకటన చేసిన తర్వాతే సర్పంచ్, ఎంపీటీసీ,జెడ్‌పీటీసీ ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నందగోపాల్, జిల్లపల్లి అంజి, వేముల రామకృష్ణ, ఉద య్, జోషి, కోటేశ్వరి, వేణు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ, శ్రీచైతన్య కళాశాలలను రద్దు చేయాలి

అంబర్‌పేట, ఆగస్టు 27 : తెలంగాణలో అనుమతి లేకుండా నడుస్తున్న నారాయణ, శ్రీచైతన్య కళాశాలలను రద్దు చేయాలని కోరుతూ పీడీఎస్‌యూ నాయకులు మంగళవారం విద్యాశాఖ జాయింట్ సెక్రటరీ పుల్లారావును కలిసి వినతి పత్రం సమర్పించారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు, ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, ఉపాధ్యక్షుడు మంద నవీన్, నాయకులు కె. ఝాన్సీ తదితరులు మాట్లాడుతూ తెలంగాణలో నారాయణ, శ్రీచైతన్య కళాశాలలో రోజుకో విద్యార్థి బలవన్మరణం పాలవుతున్నారన్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని జేఎస్ దృష్టికి తెచ్చారు. ఒక పక్క ఫీజుల దోపిడీ కొనసాగిస్తూ మరోపక్క విద్యార్థి ఆత్మహత్యలకు కారణం అవుతున్న ఈ రెండు కార్పొరేట్ కళాశాలలను రద్దు చేసేంతవరకు ఉద్యమిస్తామని తెలిపారు.



విద్యాశాఖ జాయింట్ సెక్రటరీ పుల్లారావుకు వినతి పత్రం సమర్పిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

## కచ్చానాలా నూతన పైప్‌లైన్ పనులు ప్రారంభించాలి

చిక్కడపల్లి,ఆగస్టు 27: గాంధీనగర్ డివిజన్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం నుంచి టీఆర్టీ, జవహర్‌నగర్ మెయిన్ రోడ్డు మీదుగా నూతన కచ్చానాలా పైప్‌లైన్ పనుల వెంటనే ప్రారంభించాలని మంగళవారం బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర వినయ్‌కుమార్, జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ ఏఈ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేశ్, జల మండలి డీజీఎం కార్తీక్ రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్ తదితర అధికారులతో కలిసి డివిజన్‌లో పర్యటించిన సందర్భంగా వారిని కోరారు.

## గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాలి

అంబర్‌పేట, ఆగస్టు 27 : రాబోవు గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఈస్ట్‌జోన్ డీసీపీ డా.బాలస్వామి అన్నారు. నల్లకుంట పోలీస్‌స్టేషన్ పరిధిలోని లలితానగర్ కమ్యూనిటీహాల్‌లో సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ, గణేష్ మండపాల నిర్వాహకుల సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన డీసీపీ మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులు నవరాతులన్నీ రోజులు మండపాల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి పుకార్లను నమ్మవద్దని, అనుమానితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని చెప్పారు.